బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు పుట్టిన రోజు

తిరుమలలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 9 : ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు పుట్టిన రోజు వేడుకలు సోమవారం పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అనంతరం స్థానిక ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, లూనావత్ అశోక్, వెంకన్న పాల్గొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు సోమవారం తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, కౌన్సిలర్ వేణుమాధవ్ పాల్గొన్నారు. అలాగే గూడూరు మండలకేంద్రంలో, నెల్లికుదురు మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించాయి.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 9: సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి మధుసూదన్ అన్నారు. సోమవారం ఆయన ఇనుగుర్తిలో నిర్వహించిన వైద్య శిబిరం, బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో ఉదయశ్రీ, ఈవోపీఆర్‌డీ హరిప్రసాద్, డాక్టర్ సురేశ్ పాల్గొన్నారు.

నిల్వ నీటిని తొలగించిన జీపీ సిబ్బంది

గంగారం, సెప్టెంబర్ 9 : పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు, రోడ్లపైకి నీరు చేరి మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో సోమవారం జీపీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి రాములు ఆధ్వర్యంలో ఇండ్లు, రోడ్ల వెంబడి నిల్వ నీటిని తొలగించారు. మురికి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. వీధుల్లో చెత్తను తొలగించి వాటర్ ట్యాంకులను శుభ్రం చేశారు. సిబ్బంది గుంట నర్సయ్య, జెజ్జరి వెంకన్న పాల్గొన్నారు.

82మందికి వైద్య పరీక్షలు

కేసముద్రం, సెప్టెంబర్ 9 : మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 82 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుహాసిని, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు తాడూరి కనకలక్ష్మి, మల్లం నాగలక్ష్మి, ఉపేంద్ర పాల్గొన్నారు.

నర్సింహులపేటలో 76 మందికి..

నర్సింహులపేట : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి చైతన్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో 76మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ సుజాత, అన్వేశ్, ఏఎన్ఎం ప్రసన్నకుమారి, కృష్ణవేణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఆలేరు విద్యార్థిని

నెల్లికుదురు, సెప్టెంబర్ 9 : ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని యాట సిరిచందన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం, మండల నోడల్ ఆఫీసర్ రాందాస్ తెలిపారు.. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8న వరంగల్ జేఎన్ఎస్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. విద్యార్థినిని, ఫిజికల్ డైరెక్టర్ హిమామ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

లీఫ్ ఆర్ట్‌తో గణపతి ప్రతిమ

లీఫ్ ఆర్ట్‌తో వేసిన గణపతి ప్రతిమను చూపిస్తున్న ఆర్ట్ టీచర్

తొర్రూరు, సెప్టెంబర్ 9 : గణపతి నవరాత్రుల సందర్భంగా ఆర్ట్ టీచర్ చిగురు మాలతి విద్యార్థులకు లీఫ్ ఆర్ట్‌పై అవగాహన కల్పించారు. గణపతి బొమ్మ వేసి చూపించారు. ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్ వనజ, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

రావిరాలకు అండగా ఉండాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- చెరువు కట్టకు తక్షణమే మరమ్మతు చేపట్టాలి
- గ్రామానికి నిరంతర కరెంటు ఇవ్వాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

బాధితురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నెల్లికుదురు, సెప్టెంబర్ 9 : రావిరాల గ్రామం పూర్తిస్థాయిలో కోలుకొనే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన రావిరాల గ్రామంలో కలెక్టర్ సోమవారం పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు వెళ్లి ప్రజలను పరామర్శించారు. వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర కరెంటు సరఫరా చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించడంతోపాటు మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. గ్రామంలో మొత్తం 479 గృహాలు ఉన్నాయని, అధికారులు ఇంటింటా సర్వే చేసి వరదల వల్ల నష్టపోయిన ఇండ్ల వివరాలను సేకరించినట్లు తెలిపారు. వరదతో తెగిపోయిన పెద్ద చెరువు కట్టకు తక్షణమే మరమ్మతు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలను తక్షణమే పునరుద్ధరించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తినా తక్షణమే అధికారులకు సమాచార మివ్వాలన్నారు. రెండు మూడు రోజుల్లో గ్రామం పూర్తిగా కోలుకుంటుందని చెప్పారు. కాగా డీఎన్ఆర్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థ వరదల్లో చనిపోయిన డాక్టర్ నునావత్ అశ్విని స్మారకార్థం గ్రామానికి చెందిన 100 మంది బాధితులకు 10 రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి మరియన్న, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు, వైద్యాధికారి నందన, గ్రామ కార్యదర్శి అరుణ, అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

రూ.3లక్షల ఆస్తి నష్టం

పెద్దవంగర, సెప్టెంబర్ 9 : ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని పడమటి తండా జీపీ శివారులోని పిచ్చిబోజ్యా తండాలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తండాకు చెందిన భూక్యా మంగమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు, 5 క్వింటాళ్ల బియ్యం, క్వింటాలు జొన్నలు, వేరుశనగ, దుస్తులు, సర్టిఫికెట్లు కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

'ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూ టీఎస్'

తొర్రూరు, సెప్టెంబర్ 9: పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్‌రెడ్డి, పులి ముత్తిలింగం, రాష్ట్ర బాధ్యుడు లింగమూర్తి, జిల్లా బాధ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

మరిపెడ, సెప్టెంబర్ 9 : మండలంలోని ఉల్లెపల్లి, వీరారం, ఎల్లంపేట, రాంపురం గ్రామాలు, శివారు తండాల్లో సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ రవికుమార్, సిబ్బంది కృష్ణ, సుదర్శన్, ఉపేంద్ర, సిరి, అఖిల, నర్సయ్య పాల్గొన్నారు.

శేఖర్ కుటుంబానికి అండగా ఉంటా..

పాడెమోసి కన్నీటి పర్యంతమైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

శేఖర్ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, సెప్టెంబర్ 9 : జర్నలిస్ట్ శేఖర్ మృతి జర్నలిస్టు లోకానికి, సమాజానికి తీరనిలోటు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం చిన్నవంగర గ్రామంలో శేఖర్ అంతిమయాత్ర నిర్వహించగా, ఎర్రబెల్లి పాల్గొని పాడె మోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తానూ కన్నీటి పర్యంతమయ్యారు. శేఖర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ... శేఖర్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అలాగే ఉప్పరగూడెం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు వేముల రఘు తల్లి, గ్రామ మొదటి మాజీ సర్పంచ్ ఉపేంద్ర మృతి చెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, జడ్పీటీసీలు శ్రీనివాస్, జ్యోతిర్మయి, మాజీ సర్పంచ్ జమున, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు సుధీర్, సమ్మయ్య, రాము, శ్రీనివాస్, సోమయ్య, జర్నలిస్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 9 : గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో వరదలపై సమావేశాన్ని నిర్వహించి ట్లాడారు. వానలకు చెరువులు, కుంటలకు గండ్లు పడడంతోపాటు రోడ్లు ధ్వంసమయ్యాయని, వెంటనే వాటిని తాత్కాలిక మరమ్మతు చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో విద్యుత్, తాగునీరు సమస్యలున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఐదు రోజులైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడానికి కారణాలేంటని అధికారులను ప్రశ్నించారు. త్వరగా పైపులైన్ ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పంట నష్టం అంచనా వేసి నివేదిక అందజేయాలన్నారు. సక్రమంగా విధులు నిర్వర్తించని అధికారులకు మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఇరిగేషన్, ఫారెస్ట్, ఐకేపీ, ఆర్‌అండ్‌బీ, మత్స్య శాఖ అధికారులు గైర్హాజర్ కావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో నర్మద, ఎంపీడీవో రఘుపతిరెడ్డి, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, భగీరథ ఈఈ సురేందర్ పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న హరిశ్‌నాయక్

వరద బాధితులకు బియ్యం పంపిణీ

కేసముద్రం, సెప్టెంబర్ 9 : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని తహసీల్దార్ దామోదర్, ఎస్సై మురళీధర్‌రాజ్ అన్నారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరిశ్‌నాయక్ సోమవారం 110 మంది వరద బాధితులకు ఒక్కొక్కరికి 15కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివకుమార్, పోలెపాక నాగరాజు, గునిగంటి అశోక్, మంగీలాల్, సోమారపు మధార్, బానోత్ దేవేందర్, శోభన్, విజయ్, స్వరూప, పద్మ, జలేందర్, జగన్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి

కురవి, సెప్టెంబర్ 9 : బలపాల శివారు లింగ్యాతండా(బీ)లో 15 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు, పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మాలోత్ కిషన్, నాయకులు బానోత్ సక్రాం, మాలోత్ వీరన్న, కౌసల్య పాల్గొన్నారు.

పంట క్షేత్రాల పరిశీలన

కురవి, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కురవి మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు సోమవారం పరిశీలించారు. వరదలకు దెబ్బతిన్న వరి, మిరప, పత్తి పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బుడమ రామన్న, రాజేందర్‌కుమార్, రాము, ప్రకాశ్, రాజన్న, శంకర్, లక్ష్మయ్య, నాగరాజు, వీరన్న, వీరయ్య, వీరన్న పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

పూజలు చేస్తున్న గిరిజన నాయకులు

బయ్యారం, సెప్టెంబర్ 9 : గిరిజనుల సమస్యల పరిష్కారమే సేవాలాల్ సేన ధ్యేయమని సేవాలాల్ సేన మాజీ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, ఉద్యోగ సేన జిల్లా నాయకులు అజ్మీరా సునీల్‌నాయక్ అన్నారు. సంఘం పదో ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పదేళ్లుగా సేవాలాల్ సేన అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ శీను, శివనాయక్, రాముడు, వినోద్, రమేశ్ పాల్గొన్నారు.

సీఆర్పీ కవితకు ఆర్థికసాయం

దంతాలపల్లి, సెప్టెంబర్ 9 : భారీ వర్షాలతో ఖమ్మంలో సీఆర్పీ కవిత ఇంట్లోకి నీరు చేరి, విలువైన సామగ్రి, సర్టిపికెట్లు, నిత్యావసర సరుకులు తడిసిముద్దయ్యాయి. దంతాలపల్లికి చెందిన పీఆర్‌టీయూ సంఘం రూ. 52వేలు, టీపీటీఎఫ్ రూ.20వేలు, టీపీయూఎస్ రూ.16వేలు మొత్తం 88వేల నగదును సోమవారం ఇన్‌చార్జి ఎంఈవో రాము చేతుల మీదగా కవితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, రఘు, మధుకర్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైస్ చైర్మన్ కోటిలింగం, అధికారులు



తొర్రూరు: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్, మున్సిపల్ పాలకవర్గం

దంతాలపల్లి: పెద్దముప్పారం పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విదార్థులు

మహనీయుడు కాళోజీ

- జిల్లావ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు



ఇనుగుర్తి: కాళోజీ నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 9: కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సవ్‌టోప్పో, అధికారులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలు, వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కాళోజీ జయంతి నిర్వహించారు.

ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం

నెల్లికుదురు: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజు

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సేవలను కొనియాడారు.

తెలంగాణ సంప్రదాయ వంటల ప్రదర్శన

కేసముద్రం : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ సంప్రదాయ వంటల

కేసముద్రం: వంటల ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ప్రదర్శన నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో కాళోజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

కురవి: జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల మోద్గులగూడెంలో కాళోజీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి హెచ్ఎం సత్యనారాయణాచారి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి విద్యాసంస్థలో కాళోజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు.

కాళోజీ ఉద్యమ స్ఫూర్తి అనిర్వచనీయం

తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర సాధనలో కాళోజీ నారాయణరావు ఉద్యమ స్ఫూర్తి అనిర్వచనీయమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్ అన్నా రు. సోమవారం కాళోజీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజా కవి కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని తహసీల్దార్ వినోద్‌కుమార్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పురపాలిక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్సింగరావు కాళోజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఉద్యమ కెరటం కాళోజీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 9: నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమెత్తిన అక్షరయోధుడు కాళోజినారాయణ అని తహసీల్దార్ రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు యాకయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు పాఠశాలల్లో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట, సెప్టెంబర్ 9: కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గూడూరులో..

గూడూరు : తన కవితలతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన కాళోజీ నారాయణ జయంతిని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడీవో వీరస్వామి సిబ్బందితో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొత్తగూడలో..

కొత్తగూడ : మండలంలోని పొగుళ్లపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం నెల్లుట్ల భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి, సెప్టెంబర్ 9: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని సోమవారం దంతాలపల్లి, పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, దాట్ల ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: కాళోజీ నారాయణరావు జయంతిని డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోటిలింగం పూల వేసి నివాళులర్పించారు.



నర్సింహులపేట: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ నాగరాజు

కొత్తగూడ: పొగుళ్లపల్లి పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి హెచ్ఎం భాస్కర్, ఉపాధ్యాయులు

గూడూరు: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో

కురవి: ప్రజాకవి కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ రూరల్: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.

NT-331762

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి

Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565